నుండి వచ్చిన శక్తిశాలి పిల్లలకు, సదా అలర్ట్‌గా ఉండే వారికి, సదా సర్వశక్తుల యొక్క శస్త్రధారులకు, సర్వాత్మలను సంపూర్ణ సంపన్నం చేసి శక్తుల సహయోగం ఇచ్చేవారికి, శ్రేష్ఠ కాలం, శ్రేష్ఠయుగం తీసుకువచ్చేవారికి, యుగపరివర్తక మొదటి నెంబర్, మొదటి సంపన్న రాజ్య భాగ్యాధికారులకు, ఈ విధమైన సర్వశ్రేష్ఠ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంపూర్ణకామజీత్ అంటే హద్దు యొక్క కామనలకు తీతం.....5-12-84

సర్వుల యొక్క మనోకామనలను పూర్తి చేసే శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వశ్రేష్ఠ భుజాలనుచూస్తున్నారు. భుజాలందరు స్నేహము మరియు శక్తి ద్వారా విశ్వపరివర్తనా కార్యంలో నిమగ్నమై ఉన్నారు. అందరు ఒకనికే భుజాలు. అందువలనే అందరిలో ఒకే సంలగ్నత ఉంది -తమ ఈశ్వరీయ పరివారం యొక్క తమ సోదరి, సోదరులు తమ తండ్రిని మరియు తమ యొక్క అసలైన పరివారాన్ని తెలుసుకోని కారణంగా, పిల్లలుగా ఉన్నప్పటికీ బాబా నుండి భాగ్యం పొందడం నుండి వంచితంగా ఉన్నారు - ఇలా భాగ్యం నుండి వంచితం అయిన ఆత్మలను బ్రతికించాలి అని. ఏదోక అధికారం యొక్క బిందువు ద్వారా వారిని కూడా బాబా యొక్క పరిచయంతో పరిచయం చేయాలి. ఎందుకంటే మీరందరు మొత్తం వంశావళికి పెద్దవారు. పెద్ద పిల్లలు తండ్రి సమానంగా మహిమ చేయబడతారు. అందువలనే పెద్దవారికి చిన్న అజ్ఞాని సోదరి, సోదరులపైదయ మరియు ప్రేమ స్వతహాగానే వస్తుంది. ఎలా అయితే హద్దు పరివారంలో పెద్దవారికి పరావారం పట్ల సదా ధ్యాస ఉంటుందో అలాగే మీరు బేహద్ పరివారం యొక్క పెద్దవారు కనుక ధ్యాస ఉంటుంది కదా! ఎంత పెద్ద పరివారం! మొత్తం బేహద్‌పరివారం ఎదురుగా ఉంటుందా? అందరి పట్ల దయాకిరణాలు, ఆత్మిక ఆశీర్వాదం యొక్క కిరణాలు, వరదానం యొక్క కిరణాలు వ్యాపింపచేసే మాస్టర్ సూర్యులు కదా! ఎలా అయితే సూర్యుడు స్వయం ఎంతో ఉన్నతంగా ఉండి నలువైపుల కిరణాలను వ్యాపింపచేస్తాడు. క్రింద ఉండటం ద్వారా నలువైపుల కిరణాలను వ్యాపింపచేయలేడు. అలాగే మీరు కూడా ఉన్నతోన్నతమైన బాబా సమానంగా ఉన్నత స్థితిలోస్థితులైనప్పుడే బేహద్ కిరణాలు వ్యాపింప చేయగలరు అంటే బేహద్‌సేవాధారిగా అవ్వగలరు. అందరు ఈవిధమైన బేహద్ సేవాధారులు కదా! సర్వాత్మల మనోకామనలను పూర్తి చేసే కామధేనువులు కదా!సర్వుల మనోకామనలు పూర్తి చేసేవారు స్వయం మనస్సు యొక్క కామనలను పూర్తి చేసుకోవటంలో బిజీగా లేరు కదా? మీ మనస్సు యొక్క కామనలే పూర్తి కాకపోతే ఇతరుల మనస్సుయొక్క కామనలను ఎలా పూర్తి చేయగలరు? అన్నింటికంటే ఉన్నతోన్నతమైన మనోకామన బాబాని పొందాలి అని ఉండేది. ఎప్పుడైతే ఆ శ్రేష్ఠకామన పూర్తి అయిపోయిందోఆశ్రేష్ఠ కామనలోఅన్ని చిన్న,చిన్నహద్దు యొక్క కోరికలు ఇమిడి ఉన్నాయి. శ్రేష్ఠ బేహద్ కామనల ముందు ఏ హద్దు యొక్క కామనలైనా ఉండిపోతాయా ఏమిటి? ఈ హద్దు యొక్క కామనలు కూడా మాయతో ఎదుర్కోనివ్వవు. ఈ హద్దు యొక్క కోరిక బేహద్ స్థితి ద్వారా బేహద్‌సేవ చేయనివ్వదు. హద్దు యొక్క కోరికలనుకూడాసూక్ష్మరూపంలో పరిశీలన చేసుకోండి - ముఖ్యంగా కామ వికారంయొక్క అంశం లేదా వంశం. అందువలనే కామనకు


Created by Universal Document Converter

వశం అయ్యి ఎదుర్కోలేకపోతున్నారు. బేహద్ మనోకామనలను పూర్తి చేసేవారిగా అవ్వటంలేదు. కామజీత్ అంట హద్దు కామనలను జయించటం. ఇలా మనోకామనలనుపూర్తి చేసే విశేషాత్మలు. మన్మనాభవ యొక్క స్థితి ద్వారా మనస్సు యొక్క హద్దు కోరికలను పూర్తి చేసుకుని అంటే సమాప్తి చేసుకుని ఇతరుల మనోకామనలను పూర్తి చేసే సమయం. తృప్తి ఆత్మలే ఇతరుల కోరికలను పూర్తి చేయగలరు. ఇప్పుడు వాణీకి అతీతమైనస్థితిలో ఉండే వానప్రస్థస్థితిలో కామనాజీత్ అంటే సంపూర్ణకామజీత్ యొక్క ఉదాహరణగా విశ్వం ముందు అవ్వండి. మీ చిన్న, చిన్న సోదరీ, సోదరులు ఈ కోరికతో పెద్దవారైనా మీవైపు చూస్తున్నారు. మా మనోకామనలనుపూర్తి చేయండి అని పిలుస్తున్నారు. మా సుఖం, శాంతి యొక్క కోరికలను పూర్తి చేయండి అని. కనుక మీరు ఏం చేస్తారు?అందరి మనస్సు నుండి, చెప్పటం ద్వారా కాదు, వాయుమండలం యొక్క సంగటన యొక్క మర్యాదా ప్రమాణంగా కాదు, మనస్సుతో ఇదే శ్రేష్ఠ ధ్వనిరావాలి -ఇచ్ఛా మాత్రం అవిద్యా అని.

కొంతమంది పిల్లలు చాలా చతురమైనవారు. చతురుడైన బాబా కంటే కూడా చతురత చేస్తున్నారు. హద్దు యొక్క కోరకలు ఉంటున్నాయి, ఇలా, ఇలా అని కానీ మరలా వాటిని శుభ కోరికలు, సేవా కొరకు అంటున్నారు. స్వయానికి కోరిక ఉంటుంది కానీ బయటికి సేవారూపంగా తయారుచేసేస్తున్నారు. అందువలనే బాప్‌దాదా నవ్వుకుంటూ, తెలిసినప్పటికీ, చూస్తున్నప్పటికీ, చతురత అని తెలిసినప్పటికీ కొంతమంది పిల్లలకు బయటికి సైగ చేయటంలేదు. కానీ డ్రామానుసారం తప్పకుండా సైగ లభిస్తుంది. అది ఎలా? హద్దు యొక్క కోరికలు పూర్తి అవుతూ ఆ రూపం ప్రాప్తి యొక్క రూపంగా ఉంటుంది కానీ లోపల ఒక కోరిక ఇతర కోరికలను పుట్టిస్తూ ఉంటుంది. అందువలనే మానసిక అలజడి రూపంలో సైగ లభిస్తూ ఉంటుంది. బయటికి ఎంతగా హద్దు యొక్క ప్రాప్తులతో తింటూ, త్రాగుతూ, పాడుతూ ఉన్నా కానీ ఈ మనస్సు యొక్క అలజడిని దాచుకునే సాధన చేస్తారు. లోపల మనస్సుతృప్తిగా ఉండదు. అల్పకాలికంగా ఉంటుంది కానీ సదాకాలిక తృప్తిస్థితి మరియు బాబా లభించారు అంటే ప్రపంచం లభించినట్లే అనే ఈ మనస్సు యొక్క పాటను పాడలేరు. వారు బాబాకి కూడా చెప్తారు - నువ్వు లభించావు కానీ ఇది కూడా తప్పకుండా కావాలి అని. ఇలా కావాలి, కావాలి అనే కోరికతో తృప్తిగా ఉండలేరు. సమయానుసారం ఇప్పుడు అందరి నుండి ఒకే ఇచ్ఛా మాత్రం అవిద్యా యొక్క ధ్వని రావాలి అప్పుడే ఇతరుల కోరికలను పూర్తి చేయగలరు. ఇప్పుడు కొద్ది సమయంలో ఒక్కొక్క శ్రేష్టాత్మ విశ్వం యొక్క చైతన్య బండారాగా అనుభవం చేసుకుంటారు. బికారి అయ్యి వస్తారు. మీరే నిండు బండారా అనే ధ్వని వస్తుంది.ఇప్పటివరకు ఎవరో ఉన్నారు అని వెతుకుతున్నారు కానీ వారు ఎక్కడ ఉన్నారు, ఎవరు అనేది స్పష్టంగా అర్ధం చేసుకోవటంలేదు. కానీ ఇప్పుడు సమయం యొక్క గుర్తు పడుతుంది. ఎలా అయితే మార్గం యొక్క గుర్తు ఉంటుంది కదా! ఇటు వెళ్ళండి అని యారో మార్క్ చూపిస్తారు కదా! అలాగే అందరికీ ఇక్కడికి వెళ్ళండి అనే అనుభూతి అవుతుంది. ఇలా నిండు బండారీగా అయ్యారా? సమయం కూడా మీకు సహయోగిగా అవుతుంది. శిక్షకునిగా కాదు, సహయోగిగా అవుతుంది.బాప్‌దాదా సమయానికి ముందుగానే పిల్లలందరినీ సంపన్న స్వరూపంలో నిండు బండారీ రూపంలో, ఇచ్ఛా మాత్రం అవిద్యాగా, తృప్తి ఆత్మ రూపంలో చూడాలనుకుంటున్నారు. ఎందుకంటే ఇప్పటినుండి సంస్కారాన్ని నింపుకోకపోతే అంతిమంలో సంస్కారాన్ని నింపుకునేవారు


Created by Universal Document Converter

చాలా కాలంయొక్క ప్రాప్తికి అధికారిగా అవ్వలేరు. అందువలన విశ్వం కొరకు విశ్వ ఆధారమూర్తులు. విశ్వం ముందు ప్రపంచానికి వెలుగు. ప్రపంచానికి కులదీపాలు. ఏదైతే శ్రేష్టమహిమ ఉందో ఆ సర్వ శ్రేష్ఠ మహిమకు అధికారి ఆత్మలు. ఇప్పుడు విశ్వం ముందు మీ సంపన్న స్వరూపంలో ప్రత్యక్షం అయ్యి చూపించండి. అర్ధమైందా!

వచ్చినటువంటి విశేష సేవాధారి పిల్లలకు విశేష స్నేహస్వరూపంతో బాప్‌దాదాస్నేహం యొక్క స్వాగతంచేస్తున్నారు. కుడిభుజాలైన పిల్లలకు సమానత యొక్క షేక్‌హ్యాండ్ ఇస్తున్నారు. భలే వచ్చారు. మంచిది.

విశ్వం యొక్క మనోకామనలనుపూర్తి చేసేవారికి, సదా సంపన్న తృప్తి ఆత్మలకు, విశ్వానికి ఆధారమూర్తులకు, ప్రతిసమయం విశ్వకళ్యాణం యొక్క శ్రేష్టకామనలో స్థితులై ఉండేవారికి, విశ్వం ముందు మాస్టర్ విశ్వ రక్షకులుగా అయ్యి సర్వులను రక్షించేవారికి, సర్వ శ్రేష్ట మహానాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పాత ఖాతా సమాప్తి అయిన దానికి గుర్తు..... 10-12-84

కమలపుష్ప సమానంగా చేసేటటువంటి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈ రోజు బాప్‌దాదా సాకార తనువు యొక్క ఆధారం తీసుకుని సాకారి ప్రపంచంలో సాకార రూపధారి పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. వర్తమాన సమయం యొక్క అలజడి ప్రపంచం అంటే దు:ఖ వాతావరణ ప్రపంచంలో బాప్‌దాదా తన యొక్క అచంచలమైన సిర్థమైన పిల్లలను చూస్తున్నారు. అలజడిలో ఉంటూ అతీతంగా మరియు బాబాకి ప్రియంగా ఉండే కమలపుష్పాలను చూస్తున్నారు. భయ వాతావరణంలో ఉంటూ నిర్భయశక్తి స్వరూప పిల్లలను చూస్తున్నారు. ఈ విశ్వపరివర్తక నిశ్చింత చక్రవర్తులను చూస్తున్నారు. నలువైపుల ఉన్న చింత, వాయుమండలం యొక్క ప్రభావం అంశమాత్రం కూడా పడనటువంటి నిశ్చింత చక్రవర్తులుగా ఉండాలి. వర్తమాన సమయంలో విశ్వంలో ఎక్కువ మంది ఆత్మలలో భయం మరియు చింత ఈ రెండే విశేషంగా అందరిలో ప్రవేశించి ఉన్నాయి. వారు ఎంత చింతలో ఉన్నారో మీరు అంత శుభచింతకులు చింతకి బదులు శుభచింతన భావనా స్వరూపంగా అయ్యారు. భయానికి బదులు సుఖం యొక్క పాట పాడుతున్నారు. ఇంత పరివర్తన అనుభవం చేసుకుంటున్నారు కదా! సదా శుభచింతకులు అయ్యి సదా శుభభావన, శుభ కామన యొక్క మానసిక సేవ ద్వారా అందరికి సుఖం, శాంతి ఇచ్చేవారు కదా! అకాలమృత్యు ఆత్మలకు, అకాలమూర్తి అయ్యి శాంతి మరియు శక్తి యొక్క సహయోగం ఇచ్చేవారు కదా! ఎందుకంటే వర్తమాన సమయం అకాల మృత్యువుల యొక్క సీజన్, ఎలా అయితే గాలి, తుఫానులు, సముద్ర తుఫానులు అకస్మాత్తుగా వస్తాయో అలాగే ఈ అకాలమృత్యువుల తుఫాను కూడా అకస్మాత్తుగా మరియు వేగంతో వచ్చి ఒకేసారి అనేక మందిని తీసుకు వెళ్ళిపోతుంది. ఈ అకాలమృత్యువుల తుఫాను ఇప్పుడు ప్రారంభమయ్యింది. విశేషంగా భారతదేశంలో మత కలహాలు, గృహకలహాలు మరియు ప్రకృతి ఆపదలే ప్రతి కల్పం పరివర్తనకు నిమిత్తం అవుతాయి. విదేశం యొక్క రూపురేఖ వేరుగా ఉంటుంది. కానీ భారతదేశంలో


Created by Universal Document Converter